Eenadu    Dt 26/11/17.

# కనీస ఛార్జీ రూ.10

- గరిష్ఠంగా 60 రూపాయలు
- మెట్రో ఛార్జీలు ఖరారు చేసిన ఎల్‌అండ్‌టీ
- ఒప్పందం కంటే 200 శాతం ఎక్కువ

ఈనాడు - హైదరాబాద్

మెట్రోరైలు ప్రయాణ ఛార్జీలు ఖరారయ్యాయి. కనీస ఛార్జీ రూ.10 కాగా గరిష్ఠంగా రూ.60గా నిర్ణయించారు. దూరాన్ని బట్టి 10 శ్లాబులుగా విభజించారు. ఛార్జీల పట్టికను ఎల్‌అండ్‌టీ హైదరాబాద్ మెట్రోరైలు శనివారం వెల్లడించింది. 2 కిలోమీటర్ల వరకు కనీస ఛార్జీ రూ.10 వసూలు చేస్తారు. 26 కి.మీ.పైన రూ.60గా నిర్ణయించారు. ప్రతి శ్లాబుకు ఐదేసి (మిగతా 2లో)



శనివారం నాగోలు నుంచి మెట్టుగూడ వరకు మెట్రో రైలులో ప్రయాణిస్తూ విజయసంకేతం చూపుతున్న మంత్రులు మహేందర్‌రెడ్డి, కేటీఆర్, పద్మారావు, జగదీశ్‌రెడ్డి తదితరులు

## కనీస ఛార్జీ రూ.10

(మొదటి పేజీ తరువాయి)

రూపాయలు పెంచుతూ వెళ్లారు. 4 కి.మీ. నుంచి 6 కి.మీ. వరకు ఉన్న శ్లాబును మాత్రం ఏకంగా పది రూపాయలు పెంచారు. మొదటి పది కిలోమీటర్ల వరకు ప్రతి రెండు కి.మీ.ఒక శ్లాబుగా విడదీయగా ఆ తర్వాత నాలుగు కి.మీ. ఒక శ్లాబుగా చేశారు.

**శ్లాబులు పెంచారు..:** ప్రాజెక్ట్ ఆరంభంలో ఒప్పందం ప్రకారం ప్రయాణ ఛార్జీలు 6 శ్లాబుల్లో మాత్రమే ఉన్నాయి. వాటిని ఇప్పుడు 10 శ్లాబులకు పెంచారు. మొదటి శ్లాబు దూరంలో మార్పు లేదు. రెండో శ్లాబు నుంచి 4 కి.మీ.కు ఉన్న ఒక్కో శ్లాబు నుంచి రెండేసి కిలోమీటర్లు తగ్గించి ఛార్జీలు భారీగా పెంచారు. 2012 ఒప్పంద నాటి ధరల్లో 18 కిలోమీటర్లపైన గరిష్ఠ ఛార్జీ 19 కాగా ఇప్పుడది ఏకంగా రూ.60కి పెరిగింది. పాత ధరల ప్రకారం 6 కి.మీ.వరకు రూ.10 ఛార్జీ ఉంటే ఇప్పుడు రూ.25కి పెంచారు. 10 కి.మీ. ప్రయాణానికి పాత ధరల ప్రకారం రూ.12 ఉంటే ఇప్పుడు రూ.35కు పెరిగింది. ఇది కూడా సుమారు 300 శాతం అధికం.

**నేటి నుంచి స్మార్ట్‌కార్డుల విక్రయం:** మెట్రో ప్రవేశపెట్టిన స్మార్ట్‌కార్డులను ఆదివారం నుంచి నాగోల్, తార్నాక, ప్రకాశ్‌నగర్, ఎస్‌ఆర్‌నగర్ మెట్రో స్టేషన్లలో విక్రయిస్తారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విక్రయాలుంటాయి. కార్డు ధర రూ.200. ఇందులో రూ.100 ధరావతు. మిగిలిన వంద రూపాయలు ప్రయాణానికి వినియోగించుకోవచ్చు. గరిష్ఠంగా రూ.3వేల వరకు రీఛార్జ్ చేసుకోవచ్చు. 29న ఉదయం 6 గంటల నుంచి మెట్రోలోకి ప్రయాణికులను అనుమతిస్తారు.




టోకెన్, స్మార్ట్‌కార్డుతో మెట్రో సిబ్బంది

**2012లో ఎల్‌అండ్‌టీతో ప్రభుత్వం ఒప్పందం ప్రకారం**

| శ్లాబు | కి.మీ. | ఛార్జీలు(రూ) |
|---|---|---|
| 1 | 0-2 | 8 |
| 2 | 2-6 | 10 |
| 3 | 6-10 | 12 |
| 4 | 10-14 | 14 |
| 5 | 14-18 | 16 |
| 6 | 18పైన | 19 |

**ప్రస్తుతం నిర్ణయించిన శ్లాబులు**

| శ్లాబు | కి.మీ. | ఛార్జీలు(రూ) |
|---|---|---|
| 1 | 0-2 | 10 |
| 2 | 2-4 | 15 |
| 3 | 4-6 | 25 |
| 4 | 6-8 | 30 |
| 5 | 8-10 | 35 |
| 6 | 10-14 | 40 |
| 7 | 14-18 | 45 |
| 8 | 18-22 | 50 |
| 9 | 22-26 | 55 |
| 10 | 26పైన | 60 |